



# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ ఆదివారం 01 -06-2025 సంపుటి ; 01 సంచిక :173 ఎడిటర్ ; పెనుగొండ సతీష్ పేజీలు ; 08 వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ



- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,మే 31(ఆకాంక్ష):** రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు.

ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా

మిగతాది 2 లో...

## మే 31న నో స్మోకింగ్ డే

### యువత స్మోకింగ్‌కు దూరం కావాలి



**విజయవాడ, మే31 (ఆకాంక్ష):** ఫ్యాషన్ ముసుగులో భావిభారతం పొగచూరుతోంది. ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని నిర్వీర్యం చేసే అంశాల్లో పొగాకు వాడకం ఒకటి. ఈ మహమ్మారి ఏటా కొన్ని లక్షల మంది జీవితాలను కబళిస్తుంది. క్యాన్సర్ రూపేణా మరణాలను కొనితెస్తోంది. ఆధునిక సమాజంలో పొగ తాగడం ఫ్యాషన్‌గా మారింది. 1989 నుండి మే 31న ప్రతి సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. అయినా మన దేశంలో పొగాకును పూర్తిగా నిషేధించే పరిస్థితులు లేవు.పొగాకు వాడకం మీద ప్రజల్లో చైతన్యం తీసుకురావడం తప్ప మరే మార్గం లేదంటారు విశ్లేషకులు. అభివృద్ధి చెందిన దేశాలలో పొగత్రాగేవారి సంఖ్య స్థిరంగా ఉండగా అభివృద్ధి చెందుతున్న మనదేశంలో వీరి శాతం రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోంది. అమెరికాలోని వ్యాధి నిరోధక ,నియంత్రణ కేంద్రం పొగాకు వినియోగాన్ని నిరోధించగలిగే వ్యాధి కారకాలలో ప్రధానమైనదిగా, ప్రపంచవ్యాప్తంగా సంభవించే అకాల మరణాలకు ముఖ్యమైన కారణంగా పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 మే 15న ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఏప్రిల్ 7, 1988న మొదటి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా ఉండాలని పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 40వ వార్షికోత్సవం కావడంతో ఈ తేదీని ఎంచుకున్నారు. ఆ తర్వాత 1989

మిగతాది 2 లో...

## పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోదీ



**భోపాల్,మే31(ఆకాంక్ష):** పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని

మిగతాది 2 లో...

## కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

### తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ

- కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు
- నోటీసులపై 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా
- బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ
- ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం
- నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత




**హైదరాబాద్,మే31(ఆకాంక్ష):** కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ

మిగతాది 2 లో...

## మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్ల విడుదల

**అమరావతి,మే31(ఆకాంక్ష):** ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ఏపీ మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్లను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అభ్యర్థులుకు అధికారిక పోర్టల్ లేదా వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీతో లాగిన్ అయి వారి హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఏపీ డీఎస్సీ హాల్ టికెట్ విడుదల సందర్భంగా మంత్రి లోకేష్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 'మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి' అని ఆకాంక్షించారు. ఏపీ మెగా డీఎస్సీ హాల్ టికెట్లు- రిలీజ్ అయ్యాయి. అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులోకి



వచ్చాయి. అయితే, ఈసారి అధికారులు వాట్సప్ ద్వారా కూడా అభ్యర్థులు హాల్ టికెట్లు- డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 95523


మిగతాది 2 లో...

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

- తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
- ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
- ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్

**హైదరాబాద్,మే31(ఆకాంక్ష):** దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్

మిగతాది 2 లో...



## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

- అధ:పాతాళానికి వెళ్తున్న గురుకులాలు
- ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే 31(ఆకాంక్ష):** ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ: పాతాళానికి వెళ్తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు.

మిగతాది 2 లో...

## ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికికట్టుబడి ఉన్నాం - ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కృషి: భట్టి

**భద్రాచలం,మే31(ఆకాంక్ష):** ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్



లక్ష్యమన్నారు. వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టు-కునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస ప్రభుత్వం అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర

మిగతాది 2 లో...

## మే 31న నో స్మోకింగ్ డే

తేదీని ఎంచుకున్నారు. ఆ తర్వాత 1989 మే 17న ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 31ను వార్షికంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పిలవాలని పిలుపునిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పొగాకు కొన్ని వందల రకాల హానికర రసాయనాలతో కూడుకున్నదే కాక నికోటిన్, బూడిద, అధికంగా అనర్థాలకు గురి చేసే కార్బన్ మోనాక్సైడ్ దీనిలో ఎక్కువగా ఉంటాయి. పొగాకు ఊపిరితిత్తులను విపరీతంగా ప్రభావితంచేస్తాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మాత్రమేకాకుండా, శరీరంలోని అన్ని అవయవాలను క్రమంగా నాశనం చేస్తుంది. పొగాకు వినియోగం వలన కలిగే నష్టాలలో ముఖ్యమైనవి ఊపిరితిత్తుల కాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు. అంతేకాకుండా ధూమపానం వల్ల నంపుసకత్వం వస్తుందని తాజా పరిశోధనలు వెల్లడించాయి. సహజంగా పురుషులలో ధూమపానం ఎక్కువగా ఉన్నా యుక్త వయస్కులలో ఈ లింగభేదం ఎక్కువగా లేకపోవడం గమనార్హం.ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచ మంతటా 'నో స్మోకింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పొగాకు రాహిత సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 18 సంవత్సరాల వయస్సులోపువారికి పొగాకు ఉత్పత్తులు అమ్మడం ప్రభుత్వం నిషేధించింది. సిగరెట్ అండ్ అదర్ టబాకో ప్రోడక్ట్స్ యాక్ట్ లోని సెక్షన్ 4 బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయకూడదని స్పష్టం చేస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం తద్వారా పొగతాగే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించాల్సి ఉంది.

## మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్ల విడుదల

00009కు మెసేజ్ చేస్తే చాలు. హాల్ టికెట్లు- పొందవచ్చని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోని 16,347 టీచర్ పోస్టుల ప్రభుత్వం ఈ నియామకం ద్వారా భర్తీ చేయనుంది. స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ,ప్రిన్సిపాల్స్ పోస్టులు భర్తీ చేసేందుకు జూన్ 6 నుంచి 30 వరకు సీబీటీ- విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 3,35,401 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేశారు.

## ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికికట్టుబడి ఉన్నాం

గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు- కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భట్టి విక్రమార్క వివరించారు.

## రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యందారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నటుడు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు చేసిన ఫలితం

**తిరుపతి,మే 31(ఆకాంక్ష):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు పడింది. సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబానికి ప్రైవేటుగా నవగ్రహ శాంతి పూజలు నిర్వహించిన వ్యవహారంపై శ్రీకాళహస్తి ఆలయ అర్చకుడిపై ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధిలోని రాఘవేంద్ర స్వామి మఠంలో ఈనెల 29న గురువారం హీరో శ్రీకాంత్ కుటుంబం నవగ్రహ శాంతి పూజలు చేయించుకున్నారు. ముక్కంటి ఆలయంలో పనిచేసే కొందరు అర్చకులు, వేద పండితులు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే శ్రీకాళహస్తి ఆలయంలో పనిచేసే ఓ అర్చకుడు పూజలు నిర్వహించడంతో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. శ్రీకాళహస్తి ఆలయ అర్చకులు బయట ఎక్కడా కూడా ఇలాంటి పూజలు చేయకూడదు అనే నిబంధనలు ఉన్నాయి. ఏ ఆలయంలో అయినా కూడా ఆ ఆలయానికే పనిచేయాలని.. అలా కాకుండా ప్రైవేటుగా ఇలాంటి పూజలు చేసినప్పుడు సదరు అర్చకులపై దేవాదాయ శాఖ చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ ఫ్యామిలీకి శ్రీకాళహస్తి అర్చకుడు ప్రత్యేకంగా పూజలు చేసిన అంశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తడం దేవస్థానం ఈవో బాపిరెడ్డి వెంటనే స్పందించారు.ప్రత్యేక పూజలు చేసిన అర్చకుడికి మెమో ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినే విధంగా ప్రవర్తించినందుకు ఆలయంలో విధులు నిర్వహించిన వేద పండితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమించినందుకు అర్చకుడిని ఈవో బాపిరెడ్డి విధుల నుంచి తొలగించారు. అలాగే గతంలో కూడా చాలా మంది ఇలా ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అలాంటి వ్యవహారంలో మిగిలిన వారు భయంతో ఉండే అవకాశం ఉంటుందని ఈవో బాపిరెడ్డి ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు- తెలుస్తోంది.

# కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికి తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలుదతెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళు లర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని,లేకుంటే రైలురోకోలాంటికార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ÷ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలన్నారు. పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీ-ఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా దృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది,ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.

# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం



సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ (ఇ÷ూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు. భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ-కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్



ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టు-కుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్‌కు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు- చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు- చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్‌ను అలుగు వర్షిని తొలగించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారని.. రేవంత్‌రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారని ధ్వజమెత్తారు. అందాల పోటీ-లకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వానికి బడ్జెట్ వస్తుంది.. కానీ పేద పిల్లల చదువుకు మాత్రం బడ్జెట్ లేదా అని నిలదీశారు. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్, పార్ట్ -టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. కాంగ్రెస్‌లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బతుకులు ఎందుకు బతుకుతున్నారని ప్రశ్నించారు. పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు. టాయిలెట్లను విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.


## పదో తరగతి మెరిట్ విద్యార్థినికి రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందజేత

### విద్యార్థిని ప్రవల్లికకు నగదు అందించిన ఎంఎల్ఏ బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, ఆకాంక్ష:** కోడూరు ఎస్సీ కాలనీకి చెందిన పదో తరగతి మెరిట్ విద్యార్థిని బత్తుల ప్రవల్లికకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందించారు. అవనిగడ్డ నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ విద్యార్థులకు దివిసీమ భీమ్ జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఒకరికి రూ.10 వేలు నగదు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం 578 మార్కులు సాధించిన కోడూరు స్వతంత్ర్యపురం హైస్కూల్ విద్యార్థిని ప్రవల్లికకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతుల మీదుగా నగదును అందించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రవల్లికకు ఎమ్మెల్యే దుశ్శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి దివిసీమ భీమ్ జీ అసోసియేషన్ నిర్వాహకులు పోలాబత్తిన బిపిన్ చంద్రపాల్ మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించడం అభినందనీయం అన్నారు. అసోసియేషన్ ద్వారా ఆయన చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే కొనియాడారు. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పోలాబత్తిన గోపాలం, విద్యార్థిని తండ్రి రాజు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల ఎంతో బాధ్యతగా ఉండి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణి చేస్తున్నారు:గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం, ఆకాంక్ష:** శనివారం కానూరు గ్రామ పంచాయితీ నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో %చీ ు =% భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా కానూరు పంచాయితీ కి 439 పెన్షన్స్ కి గాను రూ 2007000 మంజూరు చేయటం జరిగింది. 1 వ తారీకు ఆదివారం కావటం వలన పింఛని దారులకు ఒక రోజు ముందుగానే అనగా మే 31 వ తేదీన పెన్షన్ పంపిణి చేయటం జరిగింది. సదరు ప్రోగ్రాం నందు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆంధ్రప్రదేశ్ రాష్టం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల ఎంతో బాధ్యతగా ఉండి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణి చేస్తున్నారని కానూరు గ్రామ ప్రజలకు తెలియచేయడంతో, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.సదరు ప్రోగ్రాంకి పీత రాము , బొమ్మిడి పె ద ఏడుకొండలు , కొక్కిలిగడ్డ ప్రభుదాస్, చెక్క రామారావు, పీత వాణి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## జిల్లా వ్యాప్తంగా అమలులో ఉన్న సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు



**తిరుపతి, ఆకాంక్ష:** పోలీసు కానిస్టేబుల్ వ్రాత పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా సజావుగా శాంతిభద్రతలు పరిరక్షించడానికి శనివారం నుంచి జూన్ 30వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్ పి హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. నిషేధాజ్ఞలు అమలు ఉన్న సమయంలో తిరుపతి జిల్లా పోలీసులు వారి పరిధిలో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన మరియు ధర్నా కార్యక్రమాలును పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదన్నారు. నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయని ఆయన హెచ్చరించారు.

## టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు



**శేరిలింగంపల్లి, ఆకాంక్ష:** హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.





## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నాము:మంత్రి కొల్లు రవీంద్ర.

**మచిలీపట్నం, ఆకాంక్ష:** ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.శనివారం ఉదయం రాష్ట్ర మంత్రివర్యులు నగరంలోని వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.మంత్రి ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.ప్రతి శుక్రవారం శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు తీర్చాలని సూచించారన్నారు. ఇందులో భాగంగానే శనివారం ప్రజా దర్బార్ నిర్వహించామని ఇప్పటిదాకా 100 అర్జీలు వచ్చాయని వాటన్నిటిని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులకు వాటిని పంపిస్తున్నామన్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామన్నారు. అర్జీలలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రధాన సమస్యలైన రెవెన్యూ, భూమి,ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, గుంతల రహదారులు వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయన్నారు.వచ్చే జూన్ నెల 12 వ తేదీన కొత్తగా 95 వేల మందికి పింఛన్లు ఇవ్వబోతున్నామన్నారు.రేషన్ కార్డులు కూడా సరిచేసి కొత్తవి ఇవ్వడం జరుగుతుందన్నారు. నిత్యావసర సరుకులు ఎండీయూ వాహనాల ద్వారా సరిగా పంపిణీ కాకపోవడంతో వాటిని నిలుపుదల చేసి వచ్చే జూన్ నెల 1 వ తేదీ నుండి పూర్వ పద్ధతిలోనే చౌక దుకాణాల ద్వారా ఆ సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలు వారికి వీలైన సమయంలో చౌక దుకాణాలకు వెళ్లి కావలసిన సరుకులు తెచ్చుకునే సౌలభ్యం ఉందన్నారు.పేదలకు కళ్ళు దెబ్బ తినకుండా ఉండాలనే ఉద్దేశంతో తొలిదశలో దీపం-1 పథకం కింద కోటి గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడం జరిగిందన్నారు. దీపం 2 పథకం కింద ప్రస్తుతం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నామన్నారు.
వచ్చే జూన్ మాసంలో పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి వందనం పథకం కింద విద్యార్థుల చదువు కోసం 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. అలాగే పట్టెడన్నం పెడుతున్న రైతన్నలను ఆదుకోవాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6000 రూపాయలకు మరో 14 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జోడించి మొత్తం 20 వేల రూపాయలను అన్నదాత సుఖీభవ పథకం కింద 3 విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద 78 వేల రూపాయల వరకు రాయితీ ఉంటుందని, ఎస్సీలు ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం మరో 20000 రూపాయలు కలిపి మొత్తం 98 వేల రూపాయలు రాయితీ ఇస్తుందన్నారు. నియోజకవర్గానికి 10,000 కనెక్షన్లు ఇస్తున్నామని ఇంకా అవసరమైతే అదనంగా కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిగులు విద్యుత్ ఉత్పత్తి అయితే గ్రిడ్డుకు వెళ్తుందని తద్వారా వినియోగదారులకు అదనపు ఆదాయం కూడా వస్తుందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు కింద పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని నియోజకవర్గంలో 1.90 కోట్ల రూపాయలు పరిహారం మంజూరు అయిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరూ సహకారం అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరపల్లి అనిత, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే దుర్గ ప్రసాద్ , స్థానిక ప్రముఖ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్, ఎల్ వెంకటస్వామి బచ్చుల అనిల్ కుమార్ తదితర అనధికారులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో 64 లక్షల పింఛన్లు అందజేసి పేద ప్రజలను ఆదుకుంటున్నాము:మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం, ఆకాంక్ష:** దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో 64 లక్షల పింఛన్లు అందజేసి పేద ప్రజలను ఆదుకుంటున్నామని రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.శనివారం ఉదయం మచిలీపట్నం మండలంలోని తాళ్లపాలెం గ్రామంలోని స్నేహాలయ వృద్ధాశ్రమంలో, మచిలీపట్నం నగరంలోని చిలకలపూడిలో మంత్రి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావులతో కలసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.తొలుత తాళ్లపాలెం గ్రామంలోని 13వ వార్డులో దివ్యాంగులు వేదాంతం రాజేంద్ర స్వామికి, నత్త దేవ సహాయంలకు 6 వేల రూపాయలు, అమర్లపూడి నారాయణ, కోక వెంకటలక్ష్మిలకు 4 వేల రూపాయల చొప్పున పింఛన్లు అందజేశారు.అనంతరం మంత్రి నగరంలోని 7 వ డివిజన్ లో దివ్యాంగులు హరికృష్ణ బాబుకు 10 వేల రూపాయలు, దివ్యాంగురాలు ఆర్జా రుత్వికకు 6 వేల రూపాయలు, మంచానికి పరిమితమై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మన్నేపల్లి అప్పలరాజుకు 15 వేల రూపాయల పింఛన్లను అందజేశారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 2700 కోట్ల రూపాయలు, సంవత్సరానికి 33 వేల కోట్ల రూపాయలను పేద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్ల రూపంలో అందజేస్తున్నదన్నారు. ఈ విధంగా దేశంలో ఎక్కడా పింఛన్లు ఇవ్వడం లేదన్నారు.గతంలో ఉన్న 3 వేల రూపాయల పింఛన్లు 4 వేల రూపాయలకు పెంచి అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన 95 వేల పింఛన్లను తమ ప్రభుత్వం కొత్తగా వచ్చే జూన్ 12వ తేదీన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నామన్నారు. అందులో జిల్లాకు 2800 కొత్త పింఛన్లు మంజూరయ్యాయన్నారు. పింఛను పొందుతూ భర్తలు చనిపోయిన వారి భార్యలకు మరుసటి నెల నుండి పింఛన్లు అందజేస్తున్నామన్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెసులుబాటు కల్పించుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు తల్లికి వందనం పథకాన్ని వచ్చే జూన్ మాసంలో అమలు చేస్తామని, ప్రతి కుటుంబంలో చదువుతున్న పిల్లలందరికీ 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కూడా అమలు చేస్తామన్నారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పింఛన్దారులకు ఇంటి వద్దకే వచ్చి పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని వచ్చే ఆగస్టు మాసం 15వ తేదీన ప్రారంభించేందుకు విధివిధానాలు రూపొందిస్తూ, సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీల మేరకు అన్ని హామీలు నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి అండగా నిలుస్తుందన్నారు. అంతకుమునుపు మంత్రి మంగినపూడి బీచ్ లో మసుల ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. బీచ్ లో ఏర్పాటు చేస్తున్న 100 అడుగుల జాతీయ పతాకం పునాదిని గమనించి ఉత్సవాల ప్రారంభంలోగానే జెండాను ఏర్పాటు చేయాలన్నారు. అమరావతికి ముఖద్వారంగా బీచ్ లో ఏర్పాటు చేస్తున్న స్వాగత తోరణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మసులా ఉత్సవాలు ప్రారంభం లోగా అన్ని పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గంగాధరరావు, మెప్మా పీడీ సాయిబాబు, డి ఆర్ డి ఎ పి డి హరిహరనాథ్, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, తహసిల్దార్ హరినాథ్, స్థానిక ప్రముఖ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బండి రామకృష్ణ,కుంచే దుర్గాప్రసాద్, మోటమర్రి బాబా ప్రసాద్ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## ఈ-శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోండి:జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

**విజయవాడ, ఆకాంక్ష:** సంఘటిత, అసంఘటిత రంగాలలోని పనిచేస్తున్న కార్మికులు ఈ%-%శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను చేరుకునే విధంగా జిల్లాస్థాయిలో కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం ఇగ్నైట్ ప్రత్యేక సెల్‌లో ఏర్పాటు చేసిన కార్మిక శాఖ స్టాల్‌ను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారం దిశగా ఔత్సాహికులను సరికొత్త ఆలోచనలతో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ సెల్ అవసరమైన సహాయసహకారాలు అందిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వాటికోసం దరఖాస్తు చేసుకోవడంలోనూ తోడ్పడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర కార్మిక శాఖలు, సంఘటిత, అసంఘటిత రంగాలలోని కార్మికులతో పాటు ఓలా, బ్లింకిట్, స్విగ్గి, జొమోటో వంటి అన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ%-%శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అసంఘటిత రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలను చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ%-%శ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించిందన్నారు. అన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ%-%శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (%ూ%దీ-రీవీజీ%ూ%) పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కల్పిస్తున్న ఆరోగ్య, సంక్షేమ, ఆర్థిక (ఎక్స్ గ్రేషియా) ప్రయోజనాలను పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ%-%శ్రమ్ పోర్టల్ నమోదులో కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు జిల్లా కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు.ఈ సందర్భంగా ఈ%-%శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న ఎం. పావనికి యూనిక్ ఐడి కార్డును జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అందజేశారు.స్టాల్స్ పరిశీలనలో డిఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఉపకార్మిక కమీషనర్ సిహెచ్ ఆషారాణి, అసిస్టెంట్ కమీషనర్ మహేష్, అసిస్టెంట్ లాబర్ ఆఫీసర్లు ఉన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందండి:మంత్రి కొల్లు రవీంద్ర

- మంగినపూడి బీచ్ తీరం వద్ద వెయ్యి మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు..



**మచిలీపట్నం, ఆకాంక్ష:** ప్రతి రోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను కోరారు. యోగాంధ్ర %-%2025 కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మంగినపూడి బీచ్ తీరం వద్ద వెయ్యి మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తదితరులు పాల్గొని యోగా ప్రియులను ఉత్సాహపరిచారు. పచ్చని తివాచీపై యోగ అనే ఆంగ్ల అక్షరాలతో ఏర్పాటు చేసిన అక్షరాకృతులలో కూర్చోబెట్టి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక నుండి అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష, అదేవిధంగా మరో యోగా శిక్షకులు పోతన శాస్త్రి సూచనలు చేస్తూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం మొత్తాన్ని డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాగి జావా, తాగునీరు, స్నాక్స్ అందించారు. కార్యక్రమం అనంతరం మంత్రి మాట్లాడుతూ యోగా విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు కార్యక్రమాలను ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదేవిధంగా కృష్ణాజిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యోగ మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వజ్రాయుధమని, దీనిని మన జీవన శైలిలో భాగం చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చన్నారు. యోగా సాధనతో భావోద్వేగాలు సైతం మన ఆధీనంలో ఉంటాయని, తద్వారా మన ప్రశాంతత వల్ల ఇరుగుపొరుగువారు కూడా సంతోషంగా ఉంటారన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రారంభించడం జరిగిందన్నారు. దీని పర్యవసానంగా, యోగా ప్రాముఖ్యతను గుర్తించి యోగాను సాధన చేసేవారు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ వస్తున్నారన్నారు. భారతదేశ పౌరులుగా యోగాను ప్రతిరోజూ సాధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారన్నారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోందన్నారు. యోగాను ఒక నెల రోజులు పాటు క్రమం తప్పకుండా సాధన చేస్తే, తర్వాత నుంచి అది నిరంతర ప్రక్రియగా మారుతుందని, ఆ లక్ష్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తోందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఎలాంటి ఖర్చు లేకుండా ఇంటి వద్దనే ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా మంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానని తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. యోగా ద్వారా హెల్త్ కోసం చేసే ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన చెబుతూ ప్రజలందరూ యోగాను బరువుగా భావించకుండా 21 రోజులపాటు క్రమం తప్పకుండా సాధనం చేయడం ద్వారా జీవనశైలిలో భాగమైపోతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో శిక్షణ పొందిన యోగా శిక్షకులను ఏర్పాటు చేశామని, ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష చూపిన యోగ సాధన సూచనలకు సంబంధించిన వీడియోను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకొస్తామని, ఆ వీడియోను చూస్తూ సాధన చేయవచ్చన్నారు. అవయవాలు ఉన్నంత వరకు ఆసనాలు వేద్దాం.. ప్రాణం ఉన్నంత వరకు ప్రాణాయామం చేద్దాం.. అని అందరి చేత నినాదం చేయించారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన బందరు ఆర్డీఓ, నగర మున్సిపల్ కమిషనర్, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, ఆయుష్ తదితర శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ యోగ పట్ల మక్కువ పెంచుకోవాలని, దీని అవగాహన కోసమే రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చివరిగా అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష వేదికపై పలు యోగాసనాలు వేసి ప్రజలను అబ్బురపరిచారు. ఇరువురు యోగా శిక్షకులను మంత్రి, జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, బందరు ఆర్డీఓ కే స్వాతి, ఏఎస్పీలు సత్యనారాయణ, వివి నాయుడు, బందరు డిఎస్పి చప్పిడి రాజా, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# నికోటిన్ చక్రబంధం నుంచి బయటపడండి

- పొగాకు, గుట్కా, ఖైనీకి దూరంగా ఉండండి..
- యోగాంధ్ర క్యాంపెయిన్ సద్వినియోగం చేసుకోండి..
- ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం..
- పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం..



**విజయవాడ, ఆకాంక్ష:** ఊపిరితిత్తులు, క్యాన్సర్ వ్యాధులకు కారణమైన పొగాకు, గుట్కా, ఖైనీ వంటి మత్తుపదార్థాల నుండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరిని చైతన్యవంతులను చేసి పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణలో వైద్య ఆరోగ్య కుంటుంబ సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పొగాకు వల్ల కలిగే నష్టాల పై ముద్రించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు వినియోగంతో మన శరీరంలోని అన్ని అవయవాలకు నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులు దెబ్బతినడమే కాకుండా క్యాన్సర్‌తో పాటు పక్షవాతము, అంధత్వము, రక్తనాళాలు గట్టిపడటం వంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉదన్నారు. ఇప్పటికే పొగాకు, దూమపానం వంటి అలవాట్లు ఉన్నవారు తమ అలవాట్ల నుండి విముక్తి యోగాతో సాధ్యపడుతుందన్నారు. నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర క్యాంపయిన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దన, ప్రాణ, మాన హానికి కారణమవుతున్న పొగాకు, మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యం సాధనలో భాగంగా ఆరోగ్య కర సామాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలన్నారు. విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరపకూడదనే నిబంధనను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువతీ యువకులు పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యామోహంలో పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో పొగాకు దుష్ఫలితాల అంశంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పొగాకు ఉత్పత్తుల అలవాటు పడిన వారు మానుకునేందుకు జిల్లా ఆసుపత్రిలోని డి%-%అడిక్షన్ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కోట్పాయాక్ట్ జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు స్థానికంగా పొగాకు నిషేద ఉత్పత్తుల అమ్మకాలు జిల్లాలో జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నేను సైతం ఎన్టిఆర్ జిల్లాను పొగాకు రహిత జిల్లాగా మారుస్తానని. సిగ్నేచర్ క్యాంపెయిన్‌లో సంతకం చేసి సంచార అవగాహన వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం నేను నా జీవితములో పొగాకు, ఇతర ఉత్పత్తులను వాడను, నేను నా పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల వినియోగం నుండి రక్షించేందుకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం, డియంఅండ్ హెచ్‌వో డా. యం సుహాసిని, ఫోరం ఫర్ చ్కెల్డ్ ౖటట్స్ జిల్లా కో%-%ఆర్డినేటర్ అరవ రమేష్, నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యుటివ్ డ్కెరెక్టర్ ఫాదర్ తంబి, ప్రొగ్రాం మేనేజర్ శేఖర్, కోఆర్డినేటర్ జాకబ్ రాజు పాల్గొన్నారు.



# నేటి నుండి తీరనున్న రేషన్ ఇబ్బందులు:యలమంచిలి



**కంకిపాడు, ఆకాంక్ష:** పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న నాటి అన్న ఎన్టీఆర్ ఆకాంక్ష మరింత సమర్ధవంతంగా కూటమి ప్రభుత్వం నెరవేర్చనుందని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు హర్షం వెలిబుచ్చారు. ఇంటి ముంగిటకే రేషన్ సరుకులు అని ఆర్భాటంగా ప్రకటించిన గత ప్రభుత్వం ఆచరణలో మాత్రం ఘోరంగా వైఫల్యం చెందిందని, వేల కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి కొనుగోలు చేసిన రేషన్ పంపిణీ వాహనాలు ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ చేయడానికి కాక పెద్ద ఎత్తున రేషన్ బియ్యాన్ని నల్ల బజారుకు తరలించడానికే ఎక్కువగా ఉపయోగపడ్డాయని, రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ పంపిణీ వాహనాలపై వందలాదిగా నమోదైన కేసులే ఇందుకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. కాగా, ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇ.బి.సి. కార్పోరేషన్ల ద్వారా వాహనాలు పొందిన వారిలో 10% కట్టిన వారికి వాహనాన్ని ఉచితంగానే అందజేయాలని నిర్ణయించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు ప్రతీ నెల 5వ తేదీ లోపుగానే, ఇంటివద్దనే రేషన్ అందించడం, గతానికి భిన్నంగా, ఆదివారాలు, ఇతర శలవు రోజులతో సహా రేషన్ షాపులను 15 వ తారీఖు వరకు తెరిచి ఉంచి, సామాన్య ప్రజలకు సరుకులు పంపిణీ చేయడం, రేషన్ షాపుల ద్వారా ఇతర నిత్యావసరాలు కూడా అందుబాటులో ఉంచడం వంటి సరికొత్త నిర్ణయాలను కూటమి ప్రభుత్వం తీసుకోవడం వలన సామాన్య ప్రజలకు ఇతోధిక మేలు కలగనుందన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన యార్లగడ్డ.



**విజయవాడ రూరల్,ఆకాంక్ష:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శనివారం ఉదయం పంపిణీ చేశారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలోని శనివారం ఉదయం లబ్ధిదారుల వద్దకు వెళ్లి వితంతు, వికలాంగ, వృద్ధాప్య పింఛన్లను అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్న ఆయన వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ జూన్ ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# నిబద్ధత నిజాయితీకి నిలువుటద్దంలా విశ్వనాధపల్లి శ్రీనివాసరావు:ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**కోడూరు, ఆకాంక్ష:** నిబద్ధత నిజాయితీకి నిలువుటద్దంలా విశ్వనాధపల్లి శ్రీనివాసరావు సేవలు చేశారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రశంసించారు. శనివారం కోడూరులో మండల విద్యా శాఖ అధికారి విశ్వనాధపల్లి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందన సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఆత్మీయ అతిధులు ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన పాపారావులు విశ్వనాధపల్లి శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా పవిత్రమైన విద్యారంగంలో ఎస్.జీ.టీ.గా, గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయునిగా వేలాది విద్యార్థులకు మార్గనిర్దేశకుడిగా నిలిచి ఉన్నత స్థానాలకు చేరుకునేలా దిశా నిర్దేశం చేశారన్నారు. బహుముఖ ప్రజ్ఞశాలిగా తన పాత్రను నిజాయితీ, నిబద్ధతలతో నిర్వహించారన్నారు. గత రెండు సంవత్సరాలుగా కోడూరు మండల విద్యాశాఖాధికారి-2 గా మండల విద్యా ప్రగతికి ఇతోధిక సేవలు అందించి ప్రభుత్వ పాఠశాలల భౌతిక వనరుల ఆవశ్యకతను గుర్తించి తనేనుదైన శైలిలో రాజీలేని వైఖరితో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ప్రముఖ పాత్ర వహించారని అభినందించారు. ఇటీవల కృష్ణా నదికి సంభవించిన భారీ వరదల సమయంలో నియోజకవర్గంలోని వరద ముంపు గ్రామాల బాధితులకు అండగా నిలిచేందుకు తన సూచన మేరకు నియోజకవర్గ విద్యా కుటుంబం చేపట్టిన మహోన్నత సేవా కార్యక్రమంలో శ్రీనివాసరావు కీలక పాత్ర పోషించారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టీడీపీ మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, ఎంపీడీఓ సుధా ప్రవీణ్, ఎంఈఓ-1 టీవీఎం రాందాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా



**కోడూరు, ఆకాంక్ష:** తీర గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేశారు. శనివారం కోడూరు మండలం హంసలదీవి, పాదాలవారిపాలెం గ్రామాల ప్రజలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్థాపించిన మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

# నగర ప్రజలకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా- పెన్షన్ల పంపిణీ



**విజయవాడ, ఆకాంక్ష:** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మి షా తో కలిసి విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం సత్యనారాయణపురం పురుషోత్తమ వీధి, పరిసర ప్రాంతాలని పర్యటించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. జూన్ 1, 2025 ఆదివారం అయినందున, ప్రజలకు ఎన్టీఆర్ భరోసా అందటంలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదు అన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగా అనగా మే 31, 2025 న లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు అధికారులు. సత్యనారాయణపురం పురుషోత్తం వీధి లో గల పెన్షన్ లబ్ధిదారుల, ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి, వారికి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పెన్షన్ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా పెన్షన్ అందించాలని అన్నారు. సాయంత్రం 4 గంటల వరకు నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 20,231 పెన్షన్ లకు 18,518, సర్కిల్ 2 పరిధిలో ఉన్న 25,542 గాను 23,195, సర్కిల్ 3 పరిధిలో ఉన్న 20,233 గాను 18,378 పెన్షన్లు పంపిణీ చేశారని, మిగిలినవి కూడా సత్వరమే పూర్తి చేసి పింఛన్ లబ్ధిదారులకు సత్వరమే అందిస్తారని తెలిపారు.

# పిల్లల మానసిక వికాసానికి



**విజయవాడ, ఆకాంక్ష:** పిల్లల మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ %ఖచీదీూ% లత అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాల మేరకు నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా వేసవి క్రీడా శిక్షణలో పాల్గొన్న బాల బాలికలకు ముగింపు కార్యక్రమంలో గురు నానక్ కాలనీ, స్విమ్మింగ్ పూల్ నందు ఈత పోటీలు నిర్వహించి, ప్రతిభావంతులకు మెడల్స్ అందించారు డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డాక్టర్ %ఖచీదీూ% లత, స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు.ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇన్చార్జ్ డాక్టర్ %ఖచీదీూ% లత మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణలో భాగంగా మే 1 నుండి మే 31 వరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల అన్ని విఎంసి వేసవి శిక్షణ కేంద్రాలలో స్కేటింగ్, షటిల్ బ్యాట్మెంటన్, స్విమ్మింగ్, వంటి క్రీడల్లో శిక్షణ ఇచ్చారని, అందులో భాగంగా ముగింపు కార్యక్రమంలో గురునానక్ కాలనీలో గల స్విమ్మింగ్ పూల్ నందు ఈతల పోటీలను, సీనియర్స్, జూనియర్స్ గా విభజించి రెండు విభాగాలుగా నిర్వహించి 12 మంది ప్రతిభావంతులకు పతకాలు అందించారని తెలిపారు. చిన్నారులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని వారి మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పర్యవేక్షణలో వేసవి కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా చిన్నారుల కోసం నిర్వహించిన ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, మానవ జీవితంలో చదువు ఎంత ముఖ్యమో, అదే విధంగా శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం కోసం క్రీడలు కూడా అంతే అవసరమని, క్రీడలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, నిబంధనలు పాటించడం, సమయం విలువ తెలుసుకోవడం వంటి విలువలను నేర్పుతాయని అన్నారు. ఈత పోటీల్లో పాల్గొన్న ప్రతి చిన్నారి విజేతలని, వారందరిలో ఉన్న ప్రతిభను ఈ శిక్షణ మరియు పోటీలు వెలికి తీసి, భవిష్యత్తులో ప్రతిష్టాత్మక క్రీడా రంగాల్లో వారు ఎదగడానికి బలమైన పునాదిని వేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, మెడల్స్ స్పాన్సర్ అరుణ, పూల్ ఇంచార్జి అప్పారావు, స్విమ్మింగ్ కోచ్లు కుసుమ, గౌతమ్, బహుధుర్, వేసవి శిక్షణ చిన్నారుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు:యార్లగడ్డ



**గన్నవరం, ఆకాంక్ష:** గన్నవరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో అధ్వాన్నంగా ఉన్న అంతర్గత రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యత గ్రామంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం, పినైనవరం గ్రామాల్లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ, మండల పరిషత్ నిధులతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను శనివారం ఉదయం యార్లగడ్డ ప్రారంభించారు. అంబాపురం గ్రామంలోని పి.హారిక ఇంటి వద్ద నుండి వై.చలపతి కుమార్ ఇంటి వరకు రూ.50 లక్షలతో, పీ.నైనవరం గ్రామంలో డి.రంగా బ్యాంకు నుండి గంప శ్రీనివాసరావు ఇంటి వరకు రూ.25 లక్షల ఖర్చుతో, ఇదే గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి పి.వెంకటేశ్వర ఇంటి వరకు రూ.20.25 లక్షల ఖర్చుతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు రాష్ట్రంలోని రోడ్లను నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు కూడా గోతుల మయంగా మారటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు యార్లగడ్డ చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు ఇప్పటికే పలు గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీరోడ్లు గా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నైరుతి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తాయి అన్న వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదలు సంభవిస్తే అంటువ్యాధులు ప్రజలే ప్రమాదం ఉన్నందున వాటి నివారణపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది దృష్టి సారించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ పి.నైనవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, అంబాపురం గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య, టిడిపి నాయకుల రామకృష్ణ, దేవేంద్ర పాల్గొన్నారు.

# జూన్ 2 నుండి 4వ వరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరీక్ష:డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహ.

- పరీక్షకు హాజరు కానున్న 660 మంది అభ్యర్థులు.
- నగరంలోని నలంద విద్యా నికేతన్ కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు



**విజయవాడ, ఆకాంక్ష:** ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మెయిన్స్ పరీక్ష నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై శనివారం కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహ సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల పరీక్షను జూన్2 నుంచి 4వ తేదీ వరకు ఆఫ్ లైన్ ఓఎంఆర్ ఆధారిత పరీక్షలు జరగనున్నాయన్నారు. ఈ పరీక్షకు నగరంలోని నలంద విద్యా నికేతన్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు 660 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. జూన్ 2 (రెండవ) తేదీన క్వాలిఫైయింగ్ టెస్ట్ జనరల్ ఇంగ్లిష్ అండ్ జనరల్ తెలుగు పరీక్ష మధ్యాహ్నం 2:30 నుండి 4:10 గంటల వరకు, మూడో తేదీన ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:00 వరకు జనరల్ స్టడీస్ అండ్ మెంటల్ ఎబిలిటీ(పేపర్-1), మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మ్యాథమెటిక్స్(పేపర్-2) పరీక్ష, 4వ తేదీన జనరల్ ఫారెస్ట్రీ-1(పేపర్-3), ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, జనరల్ ఫారెస్ట్రీ-2(పేపర్-4) మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల వరకు రెండు షిఫ్టుల్లో జరగనున్నాయన్నారు.అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు గుర్తింపు కార్డు తమతో తీసుకురావాల్సి ఉంటుంది అన్నారు. విద్యుత్తుకు అంతరాయం లేకుండా స్టాండ్ బై జనరేటర్ తో ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసి పరీక్షా కేంద్రాన్ని సిద్ధంగా ఉంచాలని డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహ అధికారులను ఆదేశించారు.సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ టి.ఎస్.ఆర్ రాజగోపాల్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెంట్ ఎస్.సలీం, లైజన్ ఆఫీసర్ పి. వైకుంఠ రావు, నలంద విద్యానికేతన్ చీఫ్ సూపర్డెంట్ డి. రజిని ఉన్నారు.

# పేదల గౌరవప్రద జీవితానికి ఎన్టీఆర్ భరోసా

**సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి**

**పటిష్ట పర్యవేక్షణ, సమన్వయంతో సజావుగా పెన్షన్ల పంపిణీ**





**విజయవాడ, ఆకాంక్ష:** పేదలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతోపాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని.. స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధానాలను ప్రభుత్వం అమలుచేస్తున్నట్లు రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు.ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం సీసీఎల్ఏ, ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జయలక్ష్మి.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని బృందావన్ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైనవిధంగా అందుతుందా.. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జి.జయలక్ష్మి మాట్లాడుతూ జూన్ 1న ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31న శనివారమే పెన్షన్లు అందించడం జరుగుతోందని.. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషిచేస్తున్నట్లు జయలక్ష్మి వివరించారు.

**పెన్షన్ల పంపిణీపై నిరంతర పర్యవేక్షణ: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.....**

ఎన్టీఆర్ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నారన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి శనివారం విజయవాడ అర్బన్, సత్యనారాయణపురంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి పెన్షన్లు అందుకోవడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, పెన్షన్ సమాయానికి అందుతోందా? అని అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో అన్నదాతకు ఆరోగ్య సిరుల పంట

**రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ**

- యోగా, ధ్యానంతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం
- బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో విజయవంతంగా రైతన్నల థీమ్ యోగా




**విజయవాడ, ఆకాంక్ష:** ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకొని ఆరోగ్య సిరుల పంటను పొందేందుకు యోగా, ధ్యాన సాధనను తమ జీవితంలో భాగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు.
ఆయుష్శాఖ, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విజయవాడ బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో నిర్వహించిన రైతన్నల థీమ్ యోగా యోగా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని రైతులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు.ఈ సందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి చొరవతో భారతీయ వారసత్వ సంపద అయిన యోగా అనేక దేశాలకు చేరువ అయిందని.. ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు 2015, జూన్ 21న జరిగాయని, ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రత్యేక వేడుకలు మన రాష్ట్రంలోని విశాఖలో జరగనుండటం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేయాలనే ఉద్దేశంతో థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందని, వీటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని యోగాను జీవితాంతం ఆచరించాలని సూచించారు. రైతన్నలు తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యం పరిపుష్టమవుతుందన్నారు. ధ్యాన సాధన, ప్రాణాయామం వంటి వాటిని ఆచరించాలని డిల్లీరావు సూచించారు.

**11వ రోజు అన్నదాతలతో యోగాంధ్ర విజయవంతం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.....**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగాంధ్ర మాసోత్సవాల్లోని 11వ రోజు కార్యక్రమాన్ని అన్నదాతలతో కలిసి నిర్వహించడం చాలా ఆనందం కలిగించిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. హలమే బలమై స్వేదం చిందించి సేద్యం చేసే అన్నదాతలు దేహ దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను చేకూర్చే యోగాకు చేరువకావాలని సూచించారు. యోగాంధ్రలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో థీమ్ యోగా కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, రైతులు తదితరులు హాజరయ్యారు.

## జిల్లాలోని 2,37,200 మందికి రూ.103.35 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

- లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- 1.12.2023 నుండి 31.11.2024 వరకు భర్త మరణించిన 2319 మంది మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరు



**కర్నూలు, ఆకాంక్ష మే 31:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జూన్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 200 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.103.35 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా కర్నూలు నగరంలోని దేవనగర్ లో జాన్సీ రాణి, సల్మాబీ లకు వృద్ధాప్య పెన్షన్, తోట మీనాక్షి, ఆది లక్ష్మీ లకు వితంతువు పెన్షన్, నిర్మల, శివ శంకర్ లకు వైకల్య పెన్షన్, షేక్షావలి కి బోదకాలు ట్రీట్మెంట్ కి సంబంధించిన పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కువ సంఖ్యలో పెన్షన్ లు పంపిణీ చేస్తున్న జిల్లా కర్నూలు జిల్లా అని తెలిపారు.. జూన్ 1 వ తేది ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే రాష్ట ప్రభుత్వం పెన్షన్ లను పంపిణీ చేస్తోందని కలెక్టర్ తెలిపారు. భర్త లేదా భార్య పెన్షన్ తీసుకుంటూ అకస్మాత్తుగా మరణించినట్లయితే వెంటనే వితంతువు పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి పరిగణన లోనికి తీసుకుని అలాంటి వారికి వెంటనే పెన్షన్లు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేశారన్నారు. 1.12.2023 నుండి 31.11.2024 వరకు భర్త మరణించిన మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో భాగంగా జిల్లాలో 2319 మందికి జూన్ 12 వ తేదీన వితంతు పెన్షన్ల ను పంపిణీ చేయనున్నామని కలెక్టర్ తెలిపారు. పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు... అదే విధంగా వారు నివాసం ఉంటున్న ఇళ్ళు సొంతమా లేదా అద్దెకు ఉంటున్నారా అని అడిగి తెలుసుకొని అద్దె ఇళ్లు అయినట్లయితే ఇంటి పట్టా కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. సచివాలయ సిబ్బంది ఒక డ్రైవ్ మోడ్ లో వారి నుండి దరఖాస్తులను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు నేల ఆరోగ్య సంరక్షణ, సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించాలి



**కర్నూలు ,ఆకాంక్ష మే 31:** రైతులకు నేల ఆరోగ్య సంరక్షణ, సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నేల ఆరోగ్య సంరక్షణ, పత్తిలో పంట రక్షణ యాజమాన్యం బుక్ లెట్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో అత్యధికంగా సాగు చేపడుతున్న పత్తి పంట సాగు లో సుస్థిరమైన పద్ధతులు ప్రవేశపెట్టడానికి మారి స్వచ్ఛంద సేవా సంస్థ, జిల్లా వ్యవసాయ శాఖ తో కలిసి ఒక వినూత్నమైన "బెటర్ కాటన్ ప్రాజెక్ట్" కార్యక్రమం కోడుమూరు, దేవనకొండ మండలాల్లో అమలు చేస్తున్నారన్నారు.. దాదాపుగా 8 వేల 75 మంది రైతులతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా రైతులకు సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నేల ఆరోగ్య సంరక్షణ, పత్తి సాగులో నేల ఆరోగ్య నిర్వహణ వాతావరణ మార్పులను తట్టుకునే ప్రకృతి అనుకూల వ్యవసాయ పద్ధతులు, పత్తి సాగులో ఉత్తమ సస్యరక్షణ పద్ధతులు, బెటర్ కాటన్ సూత్రాలు, ప్రమాణాలు, సూచికలు, పత్తి పింజ నాణ్యత కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై బుక్ లెట్స్ ప్రచురించి అవగాహన కల్పించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి పి.యల్.వరలక్ష్మి, మారి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.మురళి తదితరులు పాల్గొన్నారు..

## జూన్ 02 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం...

**కర్నూలు ఆకాంక్ష మే 31:** జూన్ 02 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# దేశంలోకెల్లా పింఛన్లు రాష్ట్రంలోనే అధికం

### పింఛన్ల పంపిణీలో మంత్రి టీజీ భరత్



**కర్నూలు, ఆకాంక్ష మే 31:** దేశంలోకెల్లా అధిక మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం 48వ వార్డు అమీర్ హైదర్ నగర్‌లో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి పలువురు లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. పింఛన్ల నగదు సక్రమంగా జరుగుతుందా? లేదా? అని లబ్దిదారులను ఆరా తీశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు. బి.నాగమ్మక, సందేపోగు సుకుమార్, వడ్డే లక్ష్మీదేవి, యూ.లక్ష్మన్నలకు వృద్ధాప్య, కే.డ్యాని, వి.రామకృష్ణలకు దివ్యాంగుల పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆదాయం సమకూర్చుకోలేని వివిధ వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వారికి క్రమం తప్పకుండా ప్రతి నెలా 1వ తేదీ, ఆరోజు సెలవు రోజు ఉంటే ఒకరోజు ముందే పింఛన్ల నగదు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 11 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా పక్కా ప్రణాళిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశంలో పింఛన్ల కోసం వేల కోట్లు కేటాయిస్తున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని, పేదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. పేదలకు రోజువారీ ఖర్చులకు పింఛన్ల నగదు ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అమీర్ హైదర్ నగర్ నందు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, తొలి దశలో రూ.1.54 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్కటిగా తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం పెంచి ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చుస్తారని పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్ల పంపిణీ ఒక్క రాష్ట్రంలోనే పకడ్బందీగా జరుగుతుందని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్ల నగదు అందిస్తోందన్నారు. నగరంలో ప్రతి నెలా సుమారు 36 వేల మందికి రూ.16 కోట్ల రూపాయలు పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ఆమీర్ హైదర్ కాలనీ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టామని, రూ.40 లక్షలతో డబ్లూబియం రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ టెండర్ దశలో ఉందని, రూ.1.16 కోట్ల సిసి రహదారి నిర్మాణానికి సైతం చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

# వర్షాకాలం మొదలైనందున ఆయా శాఖల అధికారులు అప్రమత్తం కావాలి

### జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కర్నూలు, ఆకాంక్ష మే 31:** వర్షాకాలం మొదలైనందున ఇరిగేషన్, పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా,వైద్య ఆరోగ్య శాఖల అధికారులు అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, జిల్లా అధికారులతో కలెక్టర్ యోగాంధ్ర, హౌసింగ్, రెవిన్యూ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద వచ్చే ఇబ్బంది ఉన్న ప్రాంతాలను పరిశీలించాలని, కెనాల్స్, చెరువు కట్టల వద్ద మరమ్మత్తులు ఏమైనా చేయాల్సి ఉంటే వాటిని చేపట్టాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీల్లో, గ్రామపంచాయతీల్లో డ్రైనేజ్ బ్లాక్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఈవో పీఆర్డీ లను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు వాటర్ పైప్ లైన్ లను చెక్ చేయాలని, ఓహెచ్ఎస్ఆర్ లను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు యాంటీ లార్వా, ఫాగింగ్ తదితర కార్యక్రమాలను చేపట్టి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వారం లోపు ఈ శాఖల అధికారులు ఇందుకు సంబంధించి న నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే వారిని రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు మండలం రిజిస్ట్రేషన్ లో చాలా వెనుకబడి ఉందని, అలాగే దేవనకొండ, ఎమ్మిగనూరు, కోసిగి, బెళగల్ , మంత్రాలయం , కర్నూల్ రూరల్ మండలాలు కూడా రిజిస్ట్రేషన్ చేయడంలో పురోగతి తీసుకుని రావాలన్నారు.. కర్నూలు అర్బన్, గోనెగండ్ల మండలాలు రిజిస్ట్రేషన్ చేయడంలో ముందున్నాయన్నారు..అలాగే జూన్ 21 వ తేదీన యోగా దినోత్సవం నిర్వహించేందుకు అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీ లలో వేదికలు గుర్తించాలని, యోగా చేసేందుకు వీలుగా వసతుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. వెన్యూ రిజిస్ట్రేషన్ లు కర్నూలు అర్బన్, ఆదోని అర్బన్ లో పెండింగ్ లో ఉన్నాయని, త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు ప్రతి వారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ లో 90 శాతం అర్జీలు రెవెన్యూ శాఖవే ఉంటున్నాయని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ ల దగ్గరకు సమస్యలు రావడం లేదని, అన్నీ కలెక్టరేట్ కే వస్తున్నాయని, మండల స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తే కలెక్టరేట్ కు ఎందుకు వస్తారని కలెక్టర్ తహసీల్దార్లను ప్రశ్నించారు.. రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను 5 రకాలుగా విభజించుకోవాలని గతంలో కూడా చెప్పడం జరిగిందన్నారు.. సర్వే, అప్పీల్ పిటిషన్లు, కరెక్షన్, సివిల్ డిస్ప్యూట్, కోర్టు ఆర్డర్ ల వారీగా పిటిషన్లను విభజించుకుని ఒక స్పష్టతతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ డి ఓ లు, తహసీల్దార్లు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పది రోజుల తర్వాత ఈ అంశం పైన డీటెయిల్ రివ్యూ చేస్తామని, అర్జీల పరిష్కారం ఏ విధంగా జరుగుతోంది అని పరిశీలించేందుకు ఆర్డీవోలతో పాటు డిప్యూటీ కలెక్టర్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లను కూడా నియమించడం జరిగిందన్నారు హౌసింగ్ ఫర్ ఆల్ కి కార్యక్రమంలో భాగంగా ఇళ్ల స్థలాలు లేని పేదల నుండి దరఖాస్తులు తీసుకోవాలని , చెప్పినప్పటికీ ఈ అంశంలో పురోగతి లేదన్నారు.. జిల్లా అంతటా ఇంటి పట్టాల కొరకు కేవలం 4 వేల మంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. హాలహర్వి లో 2, కృష్ణగిరి లో 3, తుగ్గలి 6, గూడూరు అర్బన్ 0 దరఖాస్తులు రావడం ఏంటి అని కలెక్టర్ సంబంధిత తహసీల్దార్, గూడూరు మున్సిపల్ కమిషనర్లను ప్రశ్నించారు. పత్తికొండ డివిజన్ లో 457 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని, విఆర్ఓ లు ఇంటి ఇంటికి వెళ్ళి వెరిఫై చేసి, ఇళ్ళ స్థలాలు లేని పేదలచే దరఖాస్తు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెగ్యులరైజేషన్ కింద వచ్చిన 330 దరఖాస్తులను వెరిఫై చేసి త్వరితగతిన డిస్పోస్ చేయాలని ఆర్డీవో లను ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జూన్ 10వ తేదీ లోపు రోజుకు 250 ఇళ్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆర్ సి, ఆర్ ఎల్ స్థాయిలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గత వారం రోజులుగా పురోగతి చూపని మండలాల అధికారులను ఇక్కడికి పిలిపించాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు.. అలాగే జూన్ 5 వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం కిసాన్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ లను ఆదేశించారు..... సీసీఆర్సీ కార్డులకు 25 వేల లక్ష్యాల్ని కేటాయిస్తే 1125 మాత్రమే చేశారని, త్వరితగతిన కేటాయించిన లక్ష్యాల్ని సాధించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు. పాజిటివ్ పర్సెప్షన్ కి సంబంధించి పెన్షన్, ఫర్టిలైజర్, జిఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, హౌసింగ్, ఉపాధి హామీ పనులు, విద్యుత్, రేషన్, తదితర 16 అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల నుండి తీసుకుంటున్న ఫీడ్ బ్యాక్ కి సంబంధించిన నివేదికలను సచివాలయం వారీగా పంపించడం జరుగుతుందని సంబంధిత ఆర్డీఓ, తహసిల్దార్ , ఎంపిడిఓ లు తనిఖీ చేసి ప్రతి నెల నివేదికలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. పిఎం సూర్యఘర్ కు సంబంధించి 80 వేల రిజిస్ట్రేషన్ లు చేయడం జరిగిందని, వారితో మాట్లాడి, రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ , హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# హరితాంధ్ర లో భాగంగా జూన్ 5 వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలి

**కర్నూలు ,ఆకాంక్ష మే 31:** హరితాంధ్ర లో భాగంగా జూన్ 5 వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హరితాంధ్ర కార్యక్రమంలో జిల్లా లో ఒక లక్ష మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు.. అటవీ శాఖ అధికారులు మొక్కలను అన్ని ప్రదేశాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాలనీలు , కొండ ప్రాంతాలు, నీటి సమూహాలు , పార్కులు , కార్యాలయాలు, ఫారం పాండ్స్ తదితర అన్ని ప్రదేశాలలో మొక్కలు నాటాలని ఆదేశించారు. భాగంగా గార్గేయపురం నగరవనం లో నిర్వహించాలని ఆదేశించారు. మామిడి , సపోటా , దానిమ్మ , జామ , నేరేడు తదితర పండ్ల మొక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి సంబంధించి గార్గేయపురంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్యామల, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, మెప్మా పీడీ నాగ శివలీల, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లు తేజశ్రీ , విజయకుమార్ , సోషల్ ఫారెస్ట్ అధికారులు,ఆదోని ,ఎమ్మిగనూరు ,గూడూరు మున్సిపల్ కమిషనర్లు , హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలి

## స్వయం సహాయక సంఘాలు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి:జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య

**కర్నూలు ,ఆకాంక్ష మే 31: -** కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలని , స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో 6వ జిల్లా కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని 43 ప్రాథమిక సహకార సంఘాలు (ప్రాథమిక అగ్రికల్చర్ క్రెడిట్ కమిటీలు) కంప్యూటర్జేషన్ చేయడం జరిగిందని , డిస్టిక్ కోపరేటివ్ బ్యాంక్ లు కూడా ఇతర జాతీయ కమర్షియల్ బ్యాంకుల లాగా లావాదేవీలు , నియమాలు పాటిస్తూ ఆన్ లైన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నందువలన కొన్ని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ను డిస్ట్రిక్ట్ కోపరేటివ్ బ్యాంకుల కు ట్రాన్స్ఫర్ చేసే చర్యలు మరియు క్రొత్తగా ఖాతాలు తెరిచే చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సిసిఆర్ కార్డ్స్ కలిగిన కౌలు రైతులకు సహకార బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. పొలం యజమాని పంట రుణాలు తీసుకుని ఉన్నట్లయితే అతని



అకౌంట్ ను హోల్డ్ లో పెట్టి అతనికి మళ్లీ పంట రుణం ఇవ్వకుండా చూడాలని, సీసీఆర్ కార్డు కలిగిన కౌలు రైతుకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.నిర్ణీత సమయం తర్వాత కౌలు రైతు సిసిఆర్ కార్డు ను రెన్యువల్ కూడా చేయవలసిందిగా ఆదేశించారు ప్రపంచంలో అత్యధిక ధాన్యపు నిలువలు చేయ తలపెట్టిన ప్రణాళికలో భాగంగా జిల్లా లో 10 మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ (ఎం పీ ఎఫ్ సి) గోడౌన్ ల నిర్మాణాల నిమిత్తం ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ గొడౌన్ ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం అగ్రి ఇన్ఫ్రా ఫండ్ ద్వారా రుణాలు (4 శాతం వడ్డీ తో) మంజూరు చేస్తుందని ఆ రుణాల కు 33 శాతం సబ్సిడీ కూడా ఉంటుందని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక బృందాలకు సహకార సంఘ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మూడు లక్షల రూపాయలు రుణానికి 7 శాతం వడ్డీ 5 లక్షలకు 8 శాతం వడ్డీ అంతకంటే ఎక్కువ మొత్తానికి 9 శాతం వడ్డీ ఉంటుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కమిటీలోకి పిడి డ్వామా మరియు పిడి మెప్మా లను డిసి డిసి లోకి సభ్యులుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. వీరి సభ్యులకు కోపరేటివ్ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. కోపరేటివ్ సొసైటీ ల నిర్మాణానికి రెవెన్యూ శాఖ స్థలం కేటాయించినప్పుడు జిల్లా పరిషత్ సీఈవో మరియు పిడి డ్వామా ల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ల కు అప్రోచ్ రోడ్లను ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా డ్వామా విభాగం ఏర్పాటు చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కర్నూలు జిల్లా మిల్క్ ఫెడరేషన్ సంఘాన్ని 15 రోజుల లోగా స్థాపించవలసినది గా ఇంచార్జ్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశానికి డి సి ఓ రామాంజనేయులు , డ్వామా పిడి వెంకటరమణయ్య , జిల్లా కోపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ మరియు సీఈవో రామాంజనేయులు, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి , పిడి మెప్మా నాగ శివలీల, డిఎం సివిల్ సప్లై నాగ సుధా , మత్స్యశాఖ , మార్కెటింగ్, ఉద్యాన శాఖ , జిల్లా పరిషత్ ఏవో అధికారులు మరియు మొదలగు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇలకైలాసమైన శ్రీశైలంలో యోగాంధ్ర కార్యక్రమాలు

## ఆరోగ్యం - ఆధ్యాత్మిక సాధనకు యోగ ప్రధాన ప్రక్రియ

## ప్రతి ఒక్కరు యోగ క్రియలను అనుసరించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**శ్రీశైలం/నంద్యాల జిల్లా, ఆకాంక్ష మే 31:-** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలోలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం శ్రీశైల మహాక్షేత్రంలోని గంగాధరమండపం నుండి నంది సర్కిల్ వరకు 1500 మందిచే నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, శ్రీశైలనియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తదితరులు జ్యోతిప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ యోగా గురువు గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం కార్యక్రమములో యోగాను చేయించారు. ప్రముఖ సంస్కృత పండితులు డా. దీవి హయగ్రీవాచార్యుల వారు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సంప్రదాయ నృత్యంతో యోగా కార్యక్రమం నిర్వహించబడింది. చిరంజీవి గంధవళ్ళ రాధా రమణి గణపతి ప్రార్థన, సరస్వతి ప్రార్థన, శివస్తోత్రాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 21 నుంచి జూన్ 21 వ తేదీ వరకు నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలలోని అయిదు పర్యాటక ప్రదేశాలలో యోగ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిన మేరకు శనివారం ఇలకైలాస సన్నిధిలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 1500 మందితో యోగ నిర్వహించుకున్నామన్నారు. ఇందులో భాగంగానే జూన్ 7వ తేదీ మహానంది దేవస్థానంలో, 13వ తేదీ బెలుంగుహలు, 18వ తేదీన అహోబిలం, 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంపులో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలలో యోగ శిక్షకులను తయారుచేసి జిల్లా వ్యాప్తంగా 8 లక్షల మందికి యోగ నేర్పించి, అంతర్జాతీయ యోగా కార్యక్రమములో పాల్గొనేందుకు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2014లో ఐక్యరాజసమితి భారతదేశంలో పుట్టిన యోగాను జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగాదినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటి వరకు 170 దేశాలలో యోగ ప్రక్రియలను అవలంభిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా దినచర్యలో భాగమై ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు చిహ్నం కావాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఈశాన్య భాగమైన శ్రీశైలమహాక్షేత్రంలో మొట్టమొదటి యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. నాట్యానికి, యోగానికి అధిదేవుడు పరమశివుడేనని, శివసన్నిధిలో యోగాభ్యసనాలు చేస్తే భగవంతుడి నిండైన ఆశీస్సులు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. యోగాగురువు యోగాంశాలను వివరిస్తూ అందరిచేత యోగాసనాలు చేయించడం సంతోషదాయకరమని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యకరమైన జీవితం, సుఖసంతోషాలు, బాధల నుండి విముక్తి, మానసిక ప్రశాంతత మొదలైనవన్నీ యోగసాధన ద్వారా పొందవచ్చునని తెలిపారు. యోగా వలన శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎన్నో మంచిఫలితాలు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈనెల 16వ తేదీన నంద్యాల పట్టణంలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులు, సిబ్బందిచే యోగాసనాలు అభ్యసించేందుకు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 75 సంవత్సరాలు నిండిన వృద్ధులకు కూడా మూడు ప్రదేశాలలో యోగాసనాలు చేయించేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. జూన్ 21వ తేదీన దాదాపు 8 లక్షల మందితో యోగ కార్యక్రమంలో భాగస్వాములు చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నెలరోజులపాటు యోగ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు శ్రీశైల క్షేత్రంలో యోగ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేశామన్నారు. యోగాచార్యులు 1500 మంది అభ్యాసకులకు చక్కగా యోగా నేర్పించారన్నారు. యోగ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్కరు ప్రతీరోజు అరగంట సమయం కేటాయించి యోగా చేసి ఆయుషును పెంచుకోవాలన్నారు. తాను కూడా ప్రతీరోజు యోగాభ్యసనాలు నిర్వహించి ఆయుషును పెంచుకుని ప్రజలకు మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేస్తానన్నారు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగా కార్యక్రమంలో నిర్వహించే యోగా ప్రక్రియను అనుసరించాలని సూచించారు. జూన్ 21వ తేదీ నిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవానికి జిల్లా తరుపున అత్యధిక మంది యోగాభ్యసనాలు చేసేందుకు అన్నిస్థాయిల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. ఈ మెగా యోగాంధ్ర కార్యక్రమములో పాల్గొన సాధకులకు అభినందించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, స్థానిక శాసనసభ్యులు పర్యాటక ప్రదేశాలలో మొదటి యోగ కార్యక్రమాన్ని శ్రీశైలదేవస్థానములో నిర్వహించడానికి అవకాశం కల్పించడం ఎంతో సంతోషదాయకమన్నారు. యోగా అనేది మన సంస్కృతిలో అనాదిగా ఆచరణలో ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. శాసనసభ్యులు సూచించినట్లుగా దేవస్థానం తరుపున యోగా శిక్షకులను ఏర్పాటు చేసి ప్రతీరోజు కూడా సిబ్బందికి, స్థానికులకు మరియు యాత్రికులకు యోగాపై శిక్షణను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా యోగా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. యోగా గురువు గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం ప్రతి ఆసనానికి వివరణ ఇస్తూ యోగాపరమైన అంశాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను, యోగావలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అభ్యాసకులచే యోగాసనాలు చేయించారు. శారీరక ఆసనాలు, శ్వాసపై ధ్యాస, ధ్యానం, ప్రాణాయామం మొదలైవన్నీ యోగాలోని ప్రధాన క్రియలు అని తెలిపారు. కార్యక్రమములో సూక్ష్మవ్యాయమం, వృక్షాసనము, వక్రాసనము, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధహలాసనము, శలభాసనము, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. చివరగా శాంతిమంత్రాలతో ఈ యోగా కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమములో పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, శివసేవకులు, స్థానిక చెంచు గిరిజనులు, యాత్రికులు తదితరులు పాల్గొన్నారు

# పలుకూరులో స్వామి విగ్రహ ప్రతిష్ట



**పలుకూరు /నంద్యాల జిల్లా, ఆకాంక్ష, మే 31:** బనగానపల్లె నియోజకవర్గంలోని పలుకూరు శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమం పురస్కరించుకుని పలుకూరు వచ్చిన మంత్రికి ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘనస్వాగతం పలికిన ఆలయ పురోహితులు, నిర్వాహకులు, గ్రామ ప్రజలు.

# శివకుమారయ్య సేవలు మరువలేనివి - సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ



**కర్నూలు, ఆకాంక్ష ,మే 31:-** డివిజనల్ పిఆర్ఓ శివకుమారయ్య సేవలు మరువలేనివని సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ తెలిపారు. శనివారం సాయంకాలం సమాచార శాఖ ఉపసంచాలకులు కార్యాలయంలో పదవి విరమణ పొందిన డివిజనల్ పిఆర్ఓ శివకుమారయ్య కి సమాచార శాఖ ఉప సంచాలకులు, సిబ్బంది ఘనంగా పూలమాలలు, శాలువా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు.. 40 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా ఎనలేని సేవలు చేశారన్నారు... ఉద్యోగరీత్యా అనంతపురం, నంద్యాల, కర్నూలు జిల్లాలలో పనిచేసే సుదీర్ఘ సేవలు అందించారన్నారు.. ఆయన క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఉపసంచాలకులు కోరారు. అనంతరం సిబ్బంది శాలువాలతో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దివాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ ఫర్జానా, లైబ్రేరియన్ నరసింహులు, ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ వీరభద్రుడు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# జూన్ 02 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ.



**చిత్తూరు, ఆకాంక్ష మే 31:** జూన్ 02 వ తేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

# బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ నిషేధ మరియు నియంత్రణ చట్టం ను పగడ్బందీ గా అమలు కు చర్యలు

**చిత్తూరు, ఆకాంక్ష ,మే 31:** బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ (నిషేధ మరియు నియంత్రణ) చట్టం – 1986, (సవరణ చట్టం 2016 ) ను పగడ్బందీ గా అమలు కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షత న బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ నిషేధ మరియు నియంత్రణ చట్టం-(1986 సవరణ చట్టం -2016) సమర్థవంతంగా అమలు కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం కార్మిక శాఖ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ చట్టం- 1986 (సవరణ చట్టం 2016) మేరకు సెక్షన్ 3 కింద ఏ వృత్తి లో అయినా మరియు ఏ ప్రక్రియలో అయినా 14 సంవత్సరాల లోపు బాలబాలికలచే పని చేయించుకోవడం లేదా పనిలోకి అనుమతించడం పూర్తిగా నిషేధం అన్నారు. సెక్షన్ 3 ఎ కింద 14 సంవత్సరాల వయసు నిండిన 18 సంవత్సరాల వయస్సు పూర్తి కాని కౌమార వయస్సు లో ఉన్న వారి చేత నిర్దేశిత ఏ మరియు బి షెడ్యూల్లో పేర్కొన్న నిషేధిత ప్రమాదకర వృత్తులు మరియు ప్రక్రియలో పని చేయించుకోవడం లేక పని లోకి అనుమతించడం పూర్తి గా నిషేధించడం అయిన దని,ఈ సెక్షన్ల లను ఉల్లంఘించిన వారికి ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 20 వేల నుండి 50 వేల వరకు జరిమానా విధించబడుతుందని లేదా శిక్ష మరియు జరిమానా రెండు కూడా విధించ బడతాయని చట్టంలో పేర్కొనడంజరిగిందనన్నారు. బాల కార్మికుల గురించి ఏదైనా ఫిర్యాదుకై చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ని సంప్రదించవచ్చునన్నారు. ఈ చట్టాన్ని సమర్థవంతం గా అమలు చేయడంలో డివిజన్ స్థాయి లో పోలీసు, మరియు రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకొని కార్మిక వ్యవస్థ ముందుకు వెళ్లడం ద్వారాసత్ఫలితాలు ఉంటాయని తెలిపారు. కార్మిక శాఖ మండల స్థాయిలో పోలీసు, రెవెన్యూ సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని తనిఖీలు నిర్వహణ చేపట్టడం ద్వారా ఇటుక బట్టీలు, మైనింగ్ పరిశ్రమల వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల వద్ద, డైరీ పరిశ్రమలలో ఉన్న బాల కార్మికులను గుర్తించేందుకు అవకాశాలు ఉంటాయ న్నారు. ఈ దిశగా పనిచేయాలన్నారు. బడి బయటి పిల్లలను గుర్తించడం తో పాటు వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడమే కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా చొరవ విద్యా శాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశం లో భాగంగా కార్మిక శాఖ చే బాల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టం నకు సంబంధించిన మరియు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని నకు సంబంధించిన అవగాహన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి ఓంకార్, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరి,రియల్ ఎడ్యుకేషన్ మరియు లిటరసీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రామారావు తదితరులు పాల్గొన్నారు.